# సినిమా కోరిక —

## వాలి హిరణ్మయీదేవి

ఆనందరావ్ 'తెలుగు పిక్చర్స్' అంటే ప్రాణం ఇస్తాడు.
అంటే వినంగా ఇవ్వడుగాని అంత ఇదన్నమాట.
ఆ తెలుగు సినిమాలు చూడగా చూడగా అతనికో కోరిక పుట్టుకొచ్చింది.
అదేంటంటే....
అందులో హీరో హీరోయిన్లు లాగా తనూ తన భార్యాతలపి ఓ కొలనులో స్నానం చేయాలని.
సరే మన ఆంధ్రదేశంలో అలాంటి కొలనులు కేవలం
సినిమా స్టూడియోల్లోనే తప్ప ఇంకెక్కడా ఉండవ్ కాబట్టి
కొలనుకి బదులు బాత్ రూమ్ అని మార్చుకున్నాడు.
ఇక మరి కోరికకు రెండో నెసెసిటీ అమ్మాయి
కాబట్టి ఓ మంచి రోజు చూసి సౌమ్యను పెళ్ళి చేసేసుకున్నాడు.
ఇక వినండి.

**ఇవాళేమైనా సరే: అమీ**మీ తేల్చేయ వలసిందే! ఏమైందండీ- మలింకా కుడుతున్నాయా? అడిగింది మ్య.

కాదు—హూంకరించాడు ఆనంద వు.

మరేంట బాబిగాకు-కొంపదీసి ప్ర_గానీ తడిపాట- ఏంటి? కంగారుగా ంది సౌమ్య.

కానే కాదు.


మరేమయిందని ఆలా గొంతుకోసిన కలా అరిచారు. విసుగ్గా అంది సౌమ్య.

"అపుకు ఏమైందసలు—" ఆమెనే అనుకరిస్తూ వెటకారంగా అన్నాడు.

"అదేనే-నా కోరిక గురించి..." మాటలు దిగమింగాడు.

జీడిపప్పు ఉప్మానేగా-ఈనెల్లో ఇప్పటికే రెండుసార్లు చేశాం... జీడిపప్పంతా అయిపోయింది. ఇక చేసేది లేదు. ఖరాఖండీగా చెప్పేసింది సౌమ్య.

అస్తమానం జీడిపప్పుప్మా అడగడానికి నేనేమన్నా బకాసురుణ్ణను కొన్నావా? నీకు బాగా వేళాకోళంగా వుందమ్మాయ్...నా కోరిక అనగానే నీకు మన



"శోభనం" రోజు గుర్తుకు రావాలని వ్యాయంగా చూస్తే..."క్షు" అందించాడు ఆనందరావ్.

అంతే! సినిమాల్లోలాగా —గిర్రున రీళ్ళు తిరిగి సౌమ్య మనసుమీద చిక్కుకుపోయింది.

అదో స్టోర్ రూం...ఓ మూలగా పెట్టెలు - వాటి వానుకొని రెండు బీర్వాలు-బీర్వాలమీద కట్టలుగా పడివున్న పుస్తకాలు- మోటుగా గది వుంటుందన్న ఉద్దేశ్యంతో మేకులవి కొట్టకుండావుంచిన ఫ్రేం కట్టించిన ఫోటోలు ఎక్కడా... మరోమూలగా ఏముందోగాని రాజకీయ నాయకుడి బొమ్మతోవున్న ఓ బోషాణం పెట్టె-ఓ మూలగా కుప్పగావున్న పూలు-కొబ్బరి బోండాలు-పళ్ళు- పిల్లలు తిన కుండా వుండాలని దాచిన లడ్డూలతట్టా పనసపన్ను పేర్చిన బిందెలు- కాటుక బుట్టిలో నింపి బట్టకప్పిన అరిసెలూ.... ఇవన్నీ గమనించి కిటికీ వైపువున్నమంచాన్ని చూస్తే తెలుస్తుంది-శోభనపు గది వాసన—పాతసామాన్ల...పళ్ళ....పూల-వాసనతో కలగలిసి వస్తున్న ఆ పరిమళం...పెళ్ళింటివాసన వేస్తోంది.

ఎవరో కాస్త "సెన్సాఫ్ సెక్స్" అ కొద్దో అలా...అదివున్నవారు డెకరేట్ చేశారేమో-సినిమాల్లోని మంచంలా మల్లె పూలతో డెకరేట్ చేసి మధ్యలో "గుండెల్లో బాణం" గుర్తుని గూడా పూలతో డెకరేట్ చేశారు. ఆ అలంకరణని చూశాక—ఇక ఆ గదిలోని పాతసామాను కన్పించలేదు ఆనందరావ్ కళ్ళకి. క్షణమొక యుగంలా "అభిసారికుడి" లా ఎదురుచూస్తోంటే— అమ్మలక్కలంతా హాస్యం పట్టిస్తూ... గదిలోకి త్రోసిన సౌమ్య...ఓ శృంగార రసాధి దేవతలా ప్రత్యక్షమయింది.

తీరా సౌమ్యని చూడగానే ఏం చేయాలో తోచలేదు. మంచంమీద నుండి లేచి వెళ్ళాలా-లేక ఆఫీసులో ఆఫీసరొస్తే లేచి నిలబడే అలవాటు—ఆ అమ్మాయి గుర్తుపెట్టుకొనేలా ఏంటిది... ఛ...ఛ. అనుకొంటూ కూర్చొని మళ్ళీ చూడసాగాడు. మల్లెపూల జడతో-తెల్లటి చీరలో వున్న సౌమ్య భువనమోహనంగా కన్పిస్తూ వుంటే ఇక ఆగలేక మంచంమీదనుండి దిగి ఆమెవైపు నడిచాడు— బెదురుగా తన పెద్దపెద్ద కళ్ళెత్తి చూసింది సౌమ్య. ఆమెని చేతుల్లోకి తీసుకొని ఆమె నుదుటి మీద నిలిచిన ముత్యాల్లాంటి స్వేదబిందువులని తన బుగ్గలతో సుతారంగా స్పృశించాడు-ఆమె వంటిమీదనుండి వస్తున్న పరిమళాల తాకిడికి ఉక్కిరిబిక్కిరవుతూ ఆమెను చుట్టేశాడు. ఆమె ఆ తదాత్మ్యతని అనుభవిస్తున్నట్టు—కళ్ళు మూసుకొంది. ప్రథమ సమాగంవల్లనేమో-స్త్రీకి సహజంగా వుండే ఉద్విగ్నతవల్ల సగం మైకంలో-సగం స్పృహలోవుండి-చిగురాకుల్లా పెదవులు వణుకుతుండగా ఏనకై తనే అతణ్ణి పెనవేసింది- అంతే ఇద్దరికీ కాలం స్తంభించింది.

ఓ రెండు గంటల తర్వాత.... మందస్వరాన ఆనందరావు ఆమె చెవిలో గుసగుసగా అన్నాడు...నే కన్న కలల్లో ఒకటి నిజమైంది-ఇక రెండోది తీరాలి అన్నాడు.

కిసుక్కున నవ్వింది సౌమ్య.

"ఓహో...ఇక పిల్లలేగా అనుకొని గదూ నవ్వావ్?

అదేం కాదు...అన్నాడు కంగారుగా

ఆనందరావ్...

మరేంటన్నట్టు...చూసింది సౌమ్య.

"మనిద్దరం కలిసి తెలుగుసినిమాల్లో లాగాఒకర్నొకరుకవ్వించుకొంటూహాయిగా తనివితీరా స్నానం చేస్తుంటే.భావావేశంలో ఏదో చెప్పుకుపోతున్న ఆనందరావ్‌తో.

అబ్బ-ఏంటండి ఆ మాటలు ఎవరయినా పొంచివుండి వింటే మీమాటలు అంది సౌమ్య.

అంటే ఎవరూ వినకపోతే ఫర్వాలేదా? కొంటెగా అన్నాడు ఆనందరావు.

అహహ. నా ఉద్దేశ్యం అదికాదుగానీ—మా అమ్మవాళ్ళింట్లో....అదేం వీలుపడదు-మా చెల్లెళ్ళూ మీ అక్కాచెల్లెళ్ళూ మనల్నే అనుక్షణం కనిపెడుతున్నారు. మన ఇంట్లోకి వెళ్ళాక అవన్నీ అలా అంటుంటే-ఆమె బుగ్గల్లోకి వెచ్చటి ఆవిర్లొచ్చాయి...

ఏంటోయ్...ఇప్పుడేంటి ఈ బుగ్గలిలా ఎర్రబడుతున్నాయ్...ఆమెనే గమనిస్తున్న ఆనందరావ్ అడిగాడు సౌమ్య శోభనంలోనుంచి ప్రస్తుతంలోకి వచ్చిపడింది.ఛీ...పొండి.వేళాపాళా లేదుమీకు తామస్. బాత్‌రూం వున్న ఇంటిలో మీ కోరిక ఎలా తీరుతుందన్న ఇంగితజ్ఞానం లేదేం? గంటసేపు నిలబడితేగాని మూణ్ణిముషాల స్నానానికే నోచుకోవడం లేదాయె

అందుకే సెపరేట్ పోర్షన్ అన్నాను నువ్వే నా మాట చెవిన పెట్టడంలేదు....ఉక్రోషంగా అంటున్న ఆనందరావ్‌ని చూస్తే నవ్వొచ్చింది సౌమ్యకి.

• సెపరేట్ పోర్షన్ తీసుకొని...రోజుకి కలిసి స్నానాలు మాత్రం చేస్తూ...కడుపులో కాళ్ళెట్టుకునిద్రపోదాం-జీతమంతా అద్దెకిచ్చేసి...మొన్న బాత్‌రూంలోనుంచి త్వరగా రమ్మన్నాననే గా ప్రక్కింటి మీనాక్షి గొడవపెట్టుకొంది. మర్చిపోయారా?

అయితే నా బంగారంలాంటి కోరికనీ ఒండె ఖజానాలోనే నిక్షిప్తం చేయాలా?

ఆహా పదిలంగా...నవ్వుతూ అంది సౌమ్య.

అంతేనా... దిగులుగా అన్నాడు ఆనందరావ్.

ఇంకో మార్గముంది....పోజుపెడుతూ అంది సౌమ్య.

ఏంటది? ఆతని గొంతులో దాగని ఆత్రుత.

దీపం వుండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలని మా బామ్మ చెపుతూ వుండేది.

ఆవిడొకత్తి మధ్యలో...మాటిమాటికి గొణుక్కున్నాడు ఆనందరావ్.

ఏంటి...అంటున్నారు...చురుగ్గాఅడిగింది సౌమ్య.

అబ్బే....నిన్నేమంటానోయ్... అని బ్రతగ్గలనా?

ఈ అద్దె యింటిలో వుంటూ ఓనాల్గు రాళ్ళు వెనకేసుకొంటే మనం కోరినట్టుగా అటాచ్‌డు బాత్‌రూంవున్న బెడ్‌రూం కట్టుకొంటే దాన్లో ఆ కోరిక తీరుతుందని చెప్పింది బామ్మ.

అమ్మబాబోయ్! ఎంతహీనంగాలెక్కేసినా... పదిహేను ఇరవై ఏళ్ళవుతుంది...కోరిక ముసలిదయిపోతుంది. అదిగాక వేరే మార్గమే లేదా?

వుండేమో తీరిగ్గా ఆలోచించుకోండి నా కవతల బోలెంత పనివుంది-అంటూ

విసావిసా కసుస్తూ వెళ్ళింది సౌమ్య.

○ ○ ○

ఇప్పుడున్న ఇల్లు బాగానే వుందిగా-ఆఫీసుకెంత దూరంగా వున్నట్లున్న ఈ ఇల్లెందుకండీ బాబూ. అందులోనూ అద్దె మూడువందలన్నా ఎక్కంగా డెబ్బైరూపాయలు ఎక్కువవుతున్నారు. అంత ఎలా ఇచ్చుకొంటాం? మిగతా ఖర్చుఎలా? ఏవి తగ్గించుకోగలం చెప్పండి

కాఫీ మానేద్దాం...సూచించాడు ఆనందరావ్...

చచ్చినా మానను. ప్రొద్దుటే కాఫీ లేకుంటే తలనొప్పి వచ్చేస్తుంది నాకు...

పోతే-సినిమాలు మానేస్తే?

అక్కడికి మనం నెలనెలా డెబ్బైరూపాయల సినిమాలు చూసినట్లు-విసుక్కొంది సౌమ్య.

పోనీ-బాబిగాడి పాలడబ్బాలు మానేస్తే....

మీరు తినడం మానెయ్యండి....వాడి కయ్యే ఖర్చుకి గుండెలు బాదుకొంటున్నారన్నమాట-కయ్యమంది ఒక్కసారిగా సౌమ్య.

అహహా-అదికాదు వాడి మంచికే.... అన్నం తిండం అలవాటవుతుంది గదాని ...నసుగుతూ అన్నాడు ఆనందరావ్....

ఏదీకాదు...ఎక్కడన్నా ఏ ఖాతాలో రాయండి-అపార్ట్ మెంజాబ్ కొచ్చే డబ్బుతో అడ్వాన్స్ ఎమౌంట్ కట్టండి-జడ్జిమెంట్ ఇచ్చే జడ్జీకన్న హుందాగా నిలబడి చెప్పిన భార్యమొహంలోకి చూస్తూ-తలపంకించాడు ఆనందరావ్.

ఎలాగైతేనేం-క్రొత్త యింట్లోకొచ్చేశారు ఆరోజంతా సర్దుకోవడంతోనే సరిపోయింది. ఒళ్ళుబాగా అలసిపోయి-మరునాటికో [illegible] గంటలకు గానీ మెలకువ రాలేదు.

లేచేటప్పటి కేం వుంది? 'నల్లా' బంద్ అయిపోయింది.

ప్రక్కింటావిడ దగ్గరకు వెళ్ళింది సౌమ్య. తాగడానికి ఓ బిందెడు నీళ్ళు తెచ్చాము [illegible]

ఆ వాళ్ళ [illegible] రోజుకంటే ఏమోగానీ-రోజూ అంతేనూ! తం మావల్లకాదండోయ్ ఈ బస్తీలో [illegible] మహాకరువు. ఏడులోపలే బంద్ అయిపోతాయి-ఓ గంట మాత్రమే అదీ ప్రొద్దుటి పూట మాత్రమే వస్తాయి-మిగతా వాడకానికి అమడ దూరంలో వున్న [illegible] తెచ్చుకుంటాం మేం...అంటూ చల్లగా [illegible] వార్త చెప్పిందావిడ.

ఆమాటకు పైప్రాణాలు పైనే పోయినట్లయింది సౌమ్యకి.

ఇంట్లోకొచ్చి సౌమ్య చెప్పే అవసరం లేకుండానే ఆనందరావు కన్నీ విన్పించి-బిగుసుకుపోయాడు.

"ఇప్పుడు కలసి స్నానం అన్నారా-రొష్టైల కర్రకి పని చెప్పినా చెబుతుంది. అనుకొంటూ నోరు మూసుకొన్నాడు... కానీ తనని వదలిపోనని మారాం చేస్తున్న ఆ కోరిక నెలా బుజ్జగించాలో అతని వశం కావడం లేదు.

ప్రొద్దుట్నుండీ ఆఫీసు పనీ-ఆఫీసు నుంచి దుకాణంలో ఖాతాలు వ్రాసేపనీ-ఆనందరావ్‌ని పీల్చిపిప్పిచేస్తుంటే-కోరిక దానంతటదే మరుగున పడిపోసాగింది. దానికి తోడూ రోజూ నీళ్ళకై సౌమ్య పడుతున్న పాట్లు చూసి-నోరు మూసేసుకొన్నాడు.

నాలుగు గంటలకే అలారం మ్రోత విని విసుక్కొన్నాడు ఆనందరావ్...

"ఏవండీ లేవండిక- నిద్రమత్తుతోనే అంది సౌమ్య.

దిక్కుమాలిన గడియారం- రెండు గంటల ముందుగానే మోగుతోందేంటి? తీసి పెంటలో పారేయ్-ఓసలహా ఇచ్చి మళ్ళీ నిద్రపోబోయాడు.

ధాల్చాలు-లేపండి. నిన్న జరిగిన గొడవ గుర్తు లేదూ... ఆవిడ రాకాసి నోటికి నేనెదురు చెప్పలేను బాబు. కష్టమయితే అయిందిగాని రోజు నాలుగంటలకే లే పెట్టుకుందాం నీళ్ళు. రోజూ నేను నీళ్ళుకొడుతూవుంటే మీరు మోస్తున్నారు. ఇవాళ మీరు నీళ్ళు కొట్టండి-నేను మోస్తా రోజుకొకరం ఇలా డ్యూటీలు మార్చుకొందాం...అబ్బ ప్లీజ్ లేవండి...

అబ్బా సౌమ్యా! ప్లీజ్ ఒక్కగంట సేపు లేపకు...

అసలు ఇంత ఇబ్బందివున్న ఇంటికి నస్తుచగకుండానే ఇల్లుమార్చింది తప్పు. అందులో నేను ప్రొద్దుటలేచి నీళ్ళు కొడుతుంటే-మీరు కొట్టేది పోయినన్నా బోరింగ్‌పోలు చేయడం మహాతప్పు- పైగా ఇంత అరవాచాకకిరి చేస్తున్న నన్ను... ఇంకా ఏమేమో అనబోతున్న సౌమ్య నోటిని-మూసి బుద్దొచ్చింది తల్లి. ఇక దండంకం ఆపు.. వెధవది-దేనికో కక్కుర్తిపడితే-ఏదో అయిందని. బుద్దొచ్చింది లెంపలు వేయిసార్లు వేసుకున్నా బుద్ధి రాదు...అంటూ తప-తప వాయించుకొని బకెట్టూలు రెండూ ఓ చేత్తో రెండు బిందెలూ చేత్తో పట్టుకొని బయల్దేరాడు.

అబ్బ "మీకిప్పుడు 'సవ్యసాచి' అని బిరుదు ఇవ్వొచ్చండి- అంది భర్తనే మురిపెంగా చూస్తూ సౌమ్య.


ఎందుకు పాపం? అయోమయంగా అడిగాడు ఆనందరావ్.. ఏద్పొక్కటీ తక్కువగా వున్న భర్త మొహం చూసి జాలి కల్గినా-అణచేసుకుంటూ భావాన్ని సౌమ్య...

బోరింగ్ దగ్గరికి వెళ్ళి వరుసగా అన్నింట్లో నీళ్ళు నింపి "పాపం రోజా సౌమ్య చేతులెంత నొప్పులు పుడుతున్నాయో" అనుకొంటూ జాలిపడేలోగా.. ఉరుకుల పరుగులతో హిడింబిలా వచ్చింది చండిక గారు—

ఏవిటి-'ప్రతిరంగంలోనూ స్త్రీలకే ప్రాముఖ్యత ఇవ్వాలని తెలియదూ— లేపండి నీళ్ళు కొట్టుకోవాలి. అవన్నీ తర్వాత" అంది కాలితో ఆనందరావు బకెట్‌ని తన్నేస్తూ

సౌమ్యకి చాలా కోపం వచ్చింది. 'నీళ్ళు మగాళ్ళకీ-ఆడాళ్ళకి అందరికీ అవసరమే. ఎవరు ముందొస్తేవాళ్ళు కొట్టుకోవాలి. అంతే..అంది ఆవిడ నుద్దేశించి అయితే నువ్వొచ్చి కొట్టుకో-మీ ఆయన్తో ఎందుకావని చేయించడం-అన్నిటికీ-ఆవారిలా తయారవుతాడేం మీ ఆయన.

ఆనందరావుకి బాగా కోపం వచ్చి ఎర్రబడిపోయింది. తీవ్రంగా ఏదైనా అనాలనుకొన్నాడుగాని-ఒక మాట నోటి నుండి రాలేదు. భర్త అవస్థ గమనించి, మీ ఆయనలా కర్కోటకుడు గాదీయన. మీరు గొడ్డులా కష్టపడుతున్నా-మీ ఆయన వొచ్చి సాయంచేయడవేగా నీ బాధ మా ఆయనవాడు చేసే సహాయానికి కళ్ళలో నిప్పులు పోసుకొంటున్నావ్: మాటలు మీరితే చూడు ఆ...




ఏమంటున్నావేః అంటూ జుట్టు పట్టుకోడానికి వచ్చిన ఆమెను చూస్తూనే భయపడి తత్తరపాటున దాక్కుంది సౌమ్య..

ఆనందరావ్ తెల్లబోయి-చేతులు జోడించి-అమ్మా మీకో నమస్కారం-మీ రెక్క నిప్పు పట్టుకొంటారో పట్టుకోండి-మీతర్వాతే మేం-సరేనా. అంటూ తెల్ల ఝండా చూపించాక గాని శాంతించలేదా విడ.

○ ○ ○

సుందరం ఇచ్చిన ప్రసాదాన్ని భక్తిగా అందుకొని' ఏరోయ్ తిరుపతి ప్రయాణం ఎలా జరిగింది-అన్ని వసతులూ సౌఖ్యంగా అమిరాయా-అన్నాడు ఆనందరావ్ లడ్డుముక్క నోట్లో పెట్టుకొంటూ.

ఆఁ-ఈ షవరం ఏమోగానీ ఆక్షవరం బాగానే అయిందిరోయ్.... రోజుకి ముప్ఫయిరూపాయలు పోస్తేగాని రూం దొరకలేదు. కానీ అటాచ్డు బాత్‌రూం వుండి రూం సౌఖ్యంగానే వుందనుకో... వేన్నీళ్ళకి హోటల్ బాయ్‌కో ఐదురూపాయలిచ్చా— రూంలోకి కావలసినన్ని నీళ్ళు సప్లయిచేశాడు... డబ్బిస్తా బాయ్ డబ్బు—అన్ని పన్లనీ చేసిపెడుతుంది-గుండు నిమురుకొంటూ చెబుతున్న సుందరం—మాటలకి లడ్డూముక్క గొంతున అడ్డం పడింది ఆనందరావ్‌కి—

తన కోరిక తీరే మార్గం కళ్ళకి కట్టినట్టయింది. ఎలాగూ బాబిగాడి తలనీలాలివ్వాల్సివుంది. సౌమ్య ముచ్చటతీర్చినట్లూ వుంటుంది. ముఖ్యంగా తన చిరకాలవాంఛా... నెరవేరుతుంది.... అనుకొంటూ లోన్‌కి వెంటనే— అరోజే— అప్లయిచేశాడు ఆనందరావ్. కనీసం ఈ వెళ్ళిన నాలుగురోజులయినా 'పెళ్ళమోత' తప్పుతుందని సంతోషపడుతూ—

○ ○ ○

ఈ తెల్లవారుఝామున గాలిలో తేలి వచ్చే ఆ సుప్రభాతం వింటూంటే మనసెక్కడెక్కడో విహరిస్తున్నట్లుగా వుంది కదండీ...అంది శ్రవణానందంగా వున్న ఆ సుప్రభాతాన్ని వింటూ సౌమ్య.

ని భావుకత చాల్లేగాని...గుడికి అటే వుప్న హోటల్‌లో ఓ రూం బుక్ చేసి వస్తా....

సరే, రూం బుక్ చేసేసిరండి....నే నీలోగా "కళ్యాణకట్ట" హాల్లో నిలబడ తాను బాబిగాడి తలనీలాలిచ్చేసి, స్నా నం చేసి, గుడికివెళ్ళి స్వామిని దర్శించు కొని....

ఇంకా...ఏం పనులూ మిగల్లేదూ.... అసహనంగా అన్నాడు ఆనందరావ్.

విసుగ్గా కనుబొమలు చిట్లించుకొన్న సౌమ్య మొహంచూస్తూనే కొద్దిగా జంకి "అదికాదు సౌమ్యా! నాస్త రూంకి వెళ్ళి రిలాక్సయి— రేపు నువ్వు చెప్పిన పను ల్ని ముగించుకొని — గుడ్నుంచి — అటే మన ఊరెళ్ళిపోదాం".

నథింగ్ డూయింగ్. మీరన్నీ తలా- తోకా లేని మాటలే మాట్లాడుతారు గానీ ముందు నేచెప్పినట్లు చేయండి. సామా న్లన్నీ రూంలో వేసి, బాబిగాడి పాలసీసా కడిగి, పాలు పోయించుకొని, మనకీ- వాడికి బట్టలూ-టవల్స్ సోపూ తీసుకొని రండి....చూశారా చూస్తూండగానే ఎంత లైన్ పెరిగిపోతోందో...ఇంకా నిలబడ తారేం వెళ్ళండీ...

"సరెసరి.... అరవకు. వెడుతున్నా గానీ...అందరూ మనల్నే చూసేలా ఎంతగట్టిగా మాట్లాడుతున్నావ్" అంటూ సౌమ్య చెప్పిన పనులని పునశ్చరణచేసు కొంటూ...నీరసంగా కదిలాడు. రూం కోసం. రూం బుక్ చేసి వచ్చేసరికి బాబిగాడికి గుండుచేయించి నిలబడివుంది. పదండిక స్నానాలు చేద్దాం అంటూ పుష్కరిణివైపు దారితీసింది సౌమ్య.

కసపవ్వగా వున్న ఆ నీళ్ళు అక్కడి అపరిశుభ్ర వాతావరణముచూసి-స్నానం చేయబుద్ధి కాలేదసలు సౌమ్యకు. అంత లోనే ఆ భావం వచ్చినందుకు లెంపలు టపటపా వాయించుకొని — చూస్తారేం మీరూ స్నానం చేయండి బాబిగాడి కి లోగా చేయించి మీకిచ్చి—నేనూచేస్తాను.

ఏంటి ఇంతమంది జనంముందు— నువ్వు తడిబట్టలతో బయటికి వస్తావా? హోరున ఆశ్చర్యపోతూ అడిగాడు ఆనం దరావు. అందరూ ఆమెని చూస్తారని అతని భయం.

శతకోటి లింగాల్లో బోడిలింగమని— ఇంతమందిక్కడ స్నానాలుచేస్తూ— గుళ్లోకి పరుగులు తీస్తుంటే-ఎవరండి పని గట్టుకొని మీ భార్య అందచందాలు చూ సేది-అన్నీ వెధవకుళ్ళుబుద్ధులు....

అబ్బాబ్బ అవు—చేస్తాగానీ అంటూ నీళ్ళలోకి దిగాడు.

ఎలాగైతేనేం స్నానాలు గావించి గుళ్లోకి వెళ్ళారు

చాంతాడంత లైన్ చూసేసరికి కళ్ళు తిరిగాయి ఇద్దరికి.

స్పెషల్ దర్శనం టికెట్ లైన్‌లో కూడా తక్కువేమీలేదు.

హు! ఈ లైన్లో నిలబడి దర్శనం వచ్చేసరికి ఏ మూడవుతుందో- నాల్గవు తుందో-అనుకొంటూ అందరితోపాటూ అప్రయత్నంగా "గోవిందా-గోవిందా" ముందుకి కదిలారు.

గుడినుండి బైటకొచ్చి హోటల్‌లో భోంచేశారు. సర్వం కొబ్బరిమయం— కానీ నకనకలాడుతున్న కడుపులకవి అమృతతుల్యంగానే తోచింది. బయటకి వస్తూనే మురుగుకాల్వల వాసనకిముక్కు మూసుకొంది సౌమ్య..



'మొగుళ్ళకు ఛాలెంజ్' లో సిల్క్ స్మిత, విజయకాంత్, సుమిత్ర, అరుణ.

అబ్బ! గుళ్లో ఘుమఘుమలాడేమంచి నేతివాసనతో, చక్కనిపూల—పళ్ళ పరిమళాలతో—గుండెల్నిండా ఊపిరి తీసుకోబుద్దేసింది. ఇప్పుడు చచ్చినాసరేముక్కు మూసుకునే వుండాలనిపిస్తోంది. అయినా ఇంత ఆదాయం వస్తున్నా పారిశుధ్యవిషయంలో ఏమాత్రం కేర్ తీసుకోకపోవడం చాలా శోచనీయం.


గాబరాగా చుట్టూ చూశాడు ఆనందరావ్. ఇప్పుడోగంట స్పీచ్ ఇవ్వకుగాని—రూం కెళ్ళి ఓకునుకు తీద్దాం.

"కునుకట కునుకు—ఆకాశగంగా—పాపనాశనం చూద్దాం—ఇంతదూరంవచ్చి చూడకపోతే ఎలా?

ఆకాశగంగా, పాపనాశనం చూసివచ్చేసరికి ఎనిమిదయింది. అలసినటుండికి కమ్మగా నిద్ర పట్టేసింది.

ప్రొద్దుటే బద్ధకంగా కళ్ళువిప్పిన ఆనందరావ్ కి ఎదురుగా కూర్చున్న ఆటోడు ... "కోక" విజ్ఞంభించింది—కల నిజమాయెగా— కోరి కలే తీరేగా" అని హుషారుగా పాడుతుంటూ "సౌమ్యా—సౌమ్యా" అంటూ పిలిచాడు.

... ఏంటా గావుకేకలు—పనివాడు బుద్ధుగా నేనిలా వాళ్ళనీలో జుట్టు ఆరబెట్టుకొంటూ వుంటూగానీ, చప్పున స్నానం చేసేసిరండి! అంది




నొప్పి.

అదిరాను నొప్పి — ఇక్కడే బాలా నాపుంది. ... సంగతి ఎక్కడానికి నాందిగా ఉన్నాయి.

అప్పటికి పుణ్యంగా తీర్థస్నానం ... దొరకదం ... ఇంకా ఆ ... పోలేదు— ... జబ్బులు ...

ఆ తీర్థ రాజ సన్నిధానికి చేరేసరికి ఇక తన మనసులోని మాట చెప్పేయదల్చుకున్నాడు ఆనందరావ్.

రామా! పవిత్ర గంగానది ... బాత్‌రూం ... కలిసి స్నానం చేస్తే ఎంత రొమాంటిక్‌గా వుంటుందో ఆలోచించు— ... కలిసి స్నానం ... అంటూ దగ్గరికివెళ్ళ ...

అపచారం— అపచారం. దైవదర్శనానికి ...—అంటునా పసిపిల్లవాడితో వచ్చి—ఏంటండి ఈ గోల— పవిత్రమైన ఈ స్థలంలో—రామ రామ అన్నీ పాపిష్టి ఆలోచనలేంటసలు?

ఏం ఇక్కడున్నవారంతా కాపురాలు చేసుకోవటంలేదా? ప్రతి శుక్రవారం అమ్మవారికి-అయ్యగారికి ఏకాంత సేవలంటూ చేయరూ.

రామరామ! ఆ భగవంతుడితో మనకి పోలికెక్కడ? నీతో వాదిస్తూ కూర్చోలేను. ఆ బాత్‌రూం అసలే "...-ఇన్-..." కష్టం మూసుకొని స్నానం ... ఇంతోటి ... స్నానం కూడానా ... అసలే ... టైము అయిపోయింది. అసలే అమ్మవారి దర్శనం చేసుకోకుండా వెళ్ళకూడదు. అక్కడా పెద్ద క్యూ వుంటుంది. అమ్మవారి దర్శనం చేసుకొనేసరికి మనకి ట్రయినికి టైమవుతుంది. లేకుంటే ట్రయిన్ అందదు. "ఏంటో రెండురోజులు లీవు పెట్టింది. మూడో రోజుకల్లా ఆఫీసులో వుండకపోతే ఆఫీసర్ నాతో ...సంజేసుకొంటాడు" తన్నాడుగా ఆయన తిట్లు తినే బూరం తెచ్చుకొని వస్తేమాత్రం ఈ సారి ఏ సేవలూ చేయను.

ఆఫీసర్ని తల్చుకోగానే- పొంగే పాలపై నీళ్ళు చిలకరించినట్లుగా చల్లబడి పోయాడు ఆనందరావ్.

ఆఫీసర్ ఉగ్రరూపం- "త్రీ-డి"లో లా కళ్ళముందు వికటాట్టహాసం చేస్తూంటే కాళ్ళు చకచకా బాత్‌రూంలోకి దారి తీశాయి-మనసు ఉసూరుమంటున్నా... ఆ తరువాత ఆనందరావ్ తెలుగు సినిమాలు చూడలేదెప్పుడు.